

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 29 | జనవరి | 2026 | పేజీలు : 17




# అద్యంతం.. అద్వితీయం

- సారలమ్మ ఆగమన వేళ పులకించిన భక్తజనం
- జయ జయ నినాదాలతో మారుమోగిన మేడారం
- గిరిజన సంస్కృతి సంప్రదాయాల నడుమ సారలమ్మకు అడుగడుగున భక్తుల నీరాజనం
- కన్నెపల్లి నుంచి మేడారం గద్దె మీదికి కదిలొచ్చిన సారలమ్మ
- కన్నెపల్లి సారలమ్మ ప్రత్యేక పూజలో పాల్గొన్న మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్
- మేడారం జాతరలో తొలి ఘట్టం ఆవిష్కృతం
- ఇయ్యాల చిలకల గుట్ట నుంచి తరలి రానున్న సమ్మక్క



మంగపేట/మేడారం, జనవరి 28, సూర్య మేజర్ న్యూస్...

భక్తజన కోటి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అపురూప క్షణాలలో మొదటి ఘట్టం బుధవారం ఆరంభమైంది. కన్నెపల్లి నుండి సారలమ్మ తల్లి మేడారం వేంచేసి తన తల్లి సమ్మక్క రాక కోసం మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేసినట్లు స్వాగతిస్తుంది. మరోవైపు సమ్మక్క భర్త పగిడిద్దరాజు, సారలమ్మ భర్త గోవిందరాజులు సైతం మేడారం గద్దెలను అధిష్టించి అమ్మలగన్న అమ్మ మేడారం మిగతా 2లో..

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



8 లో



3 లో

భక్తులతో జన సంద్రంగా మారిన


## జంపన్న వాగు

జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాలు

## సీసీ కెమెరాల నిఘాలో జాతర మార్గం



2 లో



## ఉదయ్‌పూర్‌లో పోతరాజు అశోక్ కు కాంస్య పతకం



పరకాల, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: ఉదయ్పూర్లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఫైర్ సర్వీస్ కంట్రోల్ బోర్డు మీట్-2026లో 5 కిలో మీటర్ల పరుగుపందెం విభాగంలో హనుమకొండ జిల్లా పరకాల మండలం, నాగారం గ్రామానికి చెందిన పోతరాజు అశోక్ కాంస్య పతకం సాధించారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న ప్రతిభావంతుల మధ్య అశోక్ ఈ విజయాన్ని సాధించడం గర్వకారణమని గ్రామస్తులు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ ఘనత పట్ల నాగారం గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయన విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు తెలిపారు.2

## తప్పిపోయిన సిరొంచ బాలిక



కన్నాయిగూడెం, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య ): మేడారం మహాజాతరలో బుధవారం రోజున మహారాష్ట్ర రాష్ట్రం గడ్చిరోలి జిల్లా సిరొంచ మండలానికి చెందిన బాలిక (12) అమ్మవార్లకి మొక్కులు చెల్లించే సమయంలో తప్పిపోవడం జరిగింది. బాలిక ఏడుపులు ఉన్న పోలీస్ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమది మహారాష్ట్ర లోని సిరొంచ అని తెలపడంతో పోలీస్ శాఖ తల్లిదండ్రుల మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్టు సమాచారం.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో జూట్ కవర్లు ఉచిత పంపిణీ



కన్నాయిగూడెం, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య ): మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ వాడకంను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యం అని ఏబీవీపీ నాయకులు అన్నారు. బుధవారం రోజున ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్లాస్టిక్ రహిత జూట్ బ్యాగులను భక్తులకు పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ను మేడారం జాతరలో వాడకుండా తమ వంతు ప్రచారం చేసినట్టు ఏబీవీపీ నాయకులు తెలిపారు.

# అద్యంతం.. అద్వితీయం

మొదటి పేజీ తరువాయి..

సమ్మక్క ఆగమనం కోసం కుటుంబ సమేతంగా ఎదురుచూపులు భక్తజన కోటికి అపురూప ఘట్టాలు. కోట్ల మంది భక్తులు ఆ తల్లుల దర్శనం కోసం తండోప తండాలుగా తరలి వస్తున్న నేపథ్యంలో బుధవారం జాతరలోని మొదటి ఘట్టం అయిన శ్రీ సారలమ్మ తల్లి కన్నెపల్లి నుంచి మేడారం గద్దెపైకి చేరుకోవడం. ఈ మహా క్రతువు కోసం ప్రధాన పూజారి కాక సారయ్య బుధవారం 3.30 గంటలకు కన్నెపల్లి లోని అమ్మవారి గుడికి చేరుకొని సుమారు గంటన్నర పాటు రహస్య పూజలు నిర్వహించారు. ఈ సమయంలో ఇతరులు దగ్గరకి రాకుండా అభ్యుదయ కమిటీ సభ్యులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోగా, జిల్లా పోలీస్ యంత్రాంగం మూడు అంచల భద్రత నిర్వహించారు. కన్నెపల్లి నుంచి సారలమ్మ తల్లి వస్తున్న సమయంలో భక్తులు తల్లిని దర్శనం చేసుకోవడం కోసం కన్నెపల్లి నుంచి మేడారం గద్దె వరకు బారులు తీరారు. తమ మొక్కలు సమర్పించుకునేందుకు






ఆగమనం కోసం సర్వం సిద్ధం చేసి, గిరిజన సంప్రదాయం పద్ధతిలో గద్దెల వద్ద అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులు గద్దెల పై కొలువు దీరగా, సారలమ్మ, హనుమంతుని రక్షా కవచం నీడలో జంపన్నవాగు మీదుగా సుమారు 9 నుంచి 10 గంటల ప్రాంతంలో గద్దెకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎటువంటి అవంతరాలు చోటుచేసుకోకుండా పోలీసులు బారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రధాన పూజరి కాక సారయ్య సారలమ్మ తల్లి గద్దెను చేరుకోనున్న సందర్భంగా ప్రధాన పూజారి కాక సారయ్య కన్నెపల్లిలో ఉన్న అమ్మ వారి గుడికి బారీ బందోబస్త్ తో బంగారం(బెల్లం)తో గద్దెకు చేరుకున్నారు. ప్రపంచం మొత్తం ఎదురుచూస్తున్న ఈ తరుణం రానే వచ్చిన సందర్భంగా భక్తులు సారలమ్మ తల్లి నినాదంతో మేడారం మొత్తం మార్మోగి పోయింది. అరణ్యం మొత్తం దద్దరిల్లేలా భక్తులు గిరిజన ఆరాధ్య దైవం అయిన సారలమ్మని స్మరించారు.



### ముందుగా గద్దెల శుద్ధికరణ...

సారలమ్మ తల్లి కన్నెపల్లి నుంచి మేడారం గద్దెపైకి గిరిజన సంప్రదాయం ప్రకారం చేరుకున్న నేపథ్యంలో ముందుగా బుధవారం మధ్యాహ్నం గిరిజన పూజారులు, అధికారులు సారలమ్మ తల్లి గద్దెను శుద్ధికరణ చేశారు. తల్లి ముందుగా చేరుకొని రహస్య పూజలు నిర్వహించారు. అమ్మ వారికి గిరిజన సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహిస్తున్న సమయంలో ఎవరు చూడకుండా ఉండేందుకు అభ్యుదయ కమిటీ సభ్యులు మరియు పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు. పూజల అనంతరం కుంకుమ భరణిలో సారలమ్మను గద్దెకు తీసుకొని వచ్చారు. దీనితో మొదటి ఘట్టం పూర్తి అయింది.



### పెరిగిన భక్తుల తాకిడి...

మేడారం జాతరకి భక్తులు తాకిడి పెరిగింది. బుధవారం సారలమ్మ గద్దెను చేరుకున్న సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ తో పాటు ఇతర రాష్టాల నుంచి సైతం భక్తులు లక్షల్లో తరలి వస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకే మేడారం దారులు మొత్తం భక్తులతో నిండిపోయాయి. నేడు సమ్మక్క గద్దెపైకి రానున్న నేపథ్యంలో భక్తుల సంఖ్య గణనీయంగా పెరగనుందని అధికారులు చెబుతున్నారు.

## సీసీ కెమెరాల నిఘాలో జాతర మార్గం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: మేడారం మహాజాతర వేళ భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యంగా పోలీస్ శాఖ అత్యాధునిక నిఘా ఏర్పాటు చేసింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి గద్దెల వరకు ప్రతి వాహనం కదలికలను కెమెరాల్లో బంధించనున్నారు. ఇందుకోసం ట్రై సిటీ పరిధిలో 715, మేడారం మార్గంలో 530 సీసీ కెమెరాలను అమర్చి, కమాండ్ కంట్రోల్ రూమ్కు అనుసంధానించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా క్షణాల్లో



గుర్తించేలా వ్యవస్థను సిద్ధం చేశారు.


# భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు



సత్తుల పునకాలతో జంపన్న వాగులో 'పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.









## జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాలు

మేడారం, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: జంపన్న వాగు భక్తులతో జన సంద్రంగా మారింది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శివ

# మేడారం జాతరలో ఆయుష్ వైద్య సేవలు

### 6 వేల మందికి పైగా భక్తులకు ఉచిత చికిత్స

### దుష్ప్రభావాలు లేని సంప్రదాయ వైద్యంపై పెరుగుతున్న విశ్వాసం

మేడారం, జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆయుష్ వైద్య శిబిరం ద్వారా ఇప్పటికే 6 వేల మందికి పైగా భక్తులు ఉచితంగా చికిత్స పొందారు.జనవరి 6వ తేదీ నుంచి ఆయుష్ వైద్య సేవలు ప్రారంభం కాగా, సంప్రదాయ వైద్య విధానాలపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో రోజురోజుకూ శిబిరాన్ని ఆశ్రయించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మేడారానికి వచ్చే భక్తుల్లో ముఖ్యంగా కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఎక్కువగా ఆయుష్ శిబిరానికి వస్తున్నారని వైద్యులు తెలిపారు.

### ఒక్కరోజే 828 మందికి చికిత్స...

ఇప్పటి వరకు మొత్తం 6 వేల మందికి పైగా భక్తులు ఆయుష్ వైద్య సేవలు పొందగా, ఒక్కరోజే 828 మంది భక్తులు చికిత్స పొందారు.ఆయుర్వేదం: 286 మంది, యునానీ: 223 మంది, హోమియోపతి: 329 మంది ఆయుష్ మందులపై పెరిగిన విశ్వాసం.దుష్ప్రభావాలు లేని సంప్రదాయ వైద్య విధానాలపై భక్తుల్లో విశ్వాసం పెరుగుతున్నదని ఆయుష్ వైద్యులు తెలిపారు.





గతంలో కంటే ఈసారి ఆయుష్ వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో శిబిరానికి వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ అధికమవుతోందని పేర్కొన్నారు.

### పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో..

మేడారం జాతర అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆయుష్ వైద్య శిబిరంలో 25 నుంచి 30 మంది సిబ్బంది, ఆయుష్ వైద్యులు, ఫార్మాసిస్టులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు. భక్తులకు అవసరమైన అన్ని రకాల ఆయుష్ మందులను ముందుగానే సమకూర్చి, ఎలాంటి కొరత లేకుండా చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### భక్తుల సేవలో ఆయుష్...

మేడారం మహాజాతరకు తరలివచ్చే భక్తులకు సంప్రదాయ వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆయుష్ వైద్య శిబిరం ద్వారా భక్తులకు సురక్షితమైన, ప్రభావవంతమైన చికిత్స అందుతోందని అధికారులు వెల్లడించారు. ఆయుష్ వైద్య సేవల పట్ల భక్తులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.




## మేడారం జాతర ట్రాఫిక్ పై

# వరంగల్ సీపీ నజర్






మేడారం(హనుమకొండ), జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: నేటి నుండి ప్రారంభమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వరంగల్ నగరం నుండి మేడారం గద్దల వరకు కొనసాగే రోడ్డు మార్గంలో వాహనాల రాకపోకలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పస్రా, తాడ్వాయి, జంక్షన్ల వద్ద ట్రాఫిక్ కొనసాగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయడంతో పాటు, ఆయా సెక్టార్ అధికారులకు సీపీ పలు సూచనలు చేస్తున్నారు.

సూర్య



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 28, మేజర్ న్యూస్:** వన జాతర జన జాతరగా మారి భక్తుల సందడి తో మేడారం కిటకిటలాడుతుంది. మేడారం మహా జాతర తో అరణ్యం జన సంద్రంగా మారింది. పరిసర ప్రాంతాలు భక్తుల గుడారాలతో నిండిపోయాయి. ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాల్లో వచ్చిన భక్తులు వన దేవతల ఆగమనం కోసం గుడారాలు వేసుకుని ఎదురు చూస్తున్నారు.







# జన జాతరగా మారిన వన జాతర













## గంట గంటకి పెరుగుతున్న భక్తుల రద్దీ కిక్కిరిసిన క్యూలైన్లు



## గంట గంటకు పెరుగుతున్న భక్తుల రద్దీ...

మేడారంలో భక్తుల రద్దీ గంట గంటకి పెరుగుతుంది. కనుచూపు మేరకు ఎక్కడ చూసినా గద్దెల ప్రాంగణం భక్తులతో కిటకిటలా డుతుంది. అమ్మ వార్ల దర్శనం కోసం భారీ సంఖ్య లో భక్తులు తరలి వస్తున్నారు. రహదారులు, గద్దెల పరిసరాలు, ప్రధాన మార్గాలు అన్ని భక్తులతో కిక్కిరిశాయి. భక్తులు శాంతియుతంగా దర్శనానికి ముందుకు సాగుతుండగా అధికారులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ముమ్మరం చేశారు. మేడారంలో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. కన్నెపల్లి వైపు నుంచి మేడారం గద్దెల వద్దకు చేరుకున్న భక్తులు మీడియా సెంటర్ పక్కనున్న క్యూలైన్ల ద్వారా దర్శనానికి పంపిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో క్యూలైన్లు సైతం నిండుకున్నాయి. నిలువెత్తు బంగారం, అమ్మ వారికి కానుకలు, ఒడిబియ్యం , శివసత్తుల పూనకాలతో వనదేవతల గద్దెల ప్రాంగణం కోలాహలంగా మారింది.















# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



నర్సంపేట, జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాల్ కార్యాలయాల్లో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్ వో లతో మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో బుధవారం నుంచి





నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



హన్మకొండ, జనవరి 28; మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని నక్కలగుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల హనుమకొండ- 1 బ్రాంచి విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించారు. గత డిసెంబర్ నెలలో దేశవ్యాప్తంగా జరిగిన క్యాట్ (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పరీక్షల్లో హనుమకొండ-1 బ్రాంచ్ నుండి మొత్తం 120 విద్యార్థులు క్యాట్ లెవెల్-2 పరీక్ష రాయగా అందులో నుండి 65 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి 9 వేల రూపాయల నగదు బహుమతిని సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన సభలో విద్యార్థులకు నగదు బహుమ తితో పాటు మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ హనుమకొండ -1 బ్రాంచ్ నుండి 65 విద్యార్థులు నగదు బహుమతితో మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ అందుకోవడం ఎంతగానో గర్వకారణమని, ఇంతటి ఉత్తమ ఫలితాలు రావడానికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి పోటీ పరీక్షలోనైనా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ముందుంటారని అనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మెన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డి.జి.ఎం.చేతన్, జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, ఆర్.ఐ. మనోహర్, స్కూల్ ప్రిన్సిపల్ సీమ, పాఠశాల ఇన్చార్జి సుప్రియ, ఒలంపియాడ్ ఇన్చార్జి దత్త వాసు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## చక..చకా... పారిశుధ్య పనులు

మంగపేట/మేడారం, జనవరి 28, సూర్య (మేజర్ న్యూస్):మేడారంలో పారిశుధ్య పనులు చక చకా జరుగుతున్నాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పంచాయతీ రాజ్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఎప్పటి చెత్తను అప్పడే అధికార యంత్రాంగం ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారు. కోట్లల్లో భక్తులు మేడారం సమ్మక్క, సారాలమ్మ ను దర్శించుకోవడం కోసం వస్తున్న తరుణంలో పారిశుధ్య పనులు టాస్క్ గా మారాయి. అయినప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం రోడ్ల శుభ్రత, చెత్తను తొలగించడం, ప్లాస్టిక్ వస్తువులను వెంటనే వెంటనే తొలగిస్తూ, మేడారం పరిశుభ్రత కొరకు పాటుపడుతుండటంతో భక్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.





## అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్న మంత్రి లక్ష్మణ్



మేడారం (హనుమకొండ): మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ . లక్ష్మణ్ సమర్పించి అనంతరం అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు రాజకీయ నాయకులు సహకరించాలి



## ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళిని తూచ తప్పక పాటించాలి

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జనవరి 28 ,మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ కోరారు. ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు స్వీకరణ ప్రారంభం అయినందున, రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు సమర్పణలో తీసుకోవల్సిన జాగ్రత్తల, జత పర్చాల్సిన ధృవీకరణ పత్రాల పై పలు రాజకీయ ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్ మీని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధృవపత్రాల తో నామినేషన్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఏమైనా వివరాలు తెలుసుకోవాలనుకుంటే సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని రాజకీయ ప్రతినిధులకు తెలిపారు. అలాగే పోలింగ్ సందర్బంలో మహిళలకు, పురుషులకు వేరు వేరు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసే అభ్యర్థులు ఓటరు జాబితాలో ముందస్తుగా తమ పేర్లను పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్నికల పర్యవేక్షకులు శ్రీధర్, వివిధ రాజకీయ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మేడారంలో ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్‌లు

### భక్తుల భద్రతకు 40 మొబైల్ అంబులెన్స్‌ల ఏర్పాటు




మేడారం, జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య:శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్ సేవలను విస్తృతంగా ఏర్పాటు చేసింది. మేడారం జాతర ప్రాంతమంతటా మొత్తం 40 ఫస్ట్ రెస్పాండర్ 108 బైక్ అంబులెన్స్లను వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భారీ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనూ వేగంగా చేరుకుని వైద్య సహాయం అందించేందుకు వీలుగా ఈ బైక్ అంబులెన్స్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మొబైల్ 108 సేవల ద్వారా జ్వరం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి స్వల్ప ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులకు తక్షణ ఫస్ట్ ఎయిడ్తో పాటు అవసరమైన ప్రాథమిక మందులు అందిస్తున్నారు.అలాగే పరిస్థితి విషమంగా ఉన్న సందర్భాల్లో భక్తులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలిపారు. జాతర కాలమంతా ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. భక్తుల భద్రత, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది.

## మేడారంలో పాలిచ్చే తల్లుల కేంద్రాలు ఏర్పాటు




మేడారం, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: మేడారం జాతర కు వచ్చే బాలింతల సౌకర్యార్థం పాలిచ్చే తల్లులు కేంద్రాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జాతర మొత్తం కలిపి 15 చోట్ల పాలిచ్చే తల్లులు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద మంచినీటి సదుపాయం, ఫ్యాన్ లను ఏర్పాటు చేశామన్నారు. జాతర క్యూలైన్లలో చిన్న పిల్లలను తీసుకు వెళ్లక పోవడం ఉత్తమం అని వారు పేర్కొన్నారు.




## గద్దెల వద్ద పార్క్ చేసిన వాహనాల తొలగింపు



కన్నాయిగూడెం, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య ): మేడారం మహా జాతరలో గద్దెల వద్ద వెహికల్ పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్యలు వచ్చే అవకాశం ఉండడంతో సంబంధిత అధికారులు వాహనాలను తొలగించడం జరిగింది.సాయంత్రం కన్నెపల్లి గుడి నుంచి సారలమ్మ గద్దెల పైకి వచ్చే సమయంలో రోడ్లకి ఇరువైపుల ఉన్న ట్రాఫిక్ ను క్లియర్ చేసినట్టు సమాచారం.

## జంపన్న వాగులో వ్యక్తి మృతి



తాడ్వాయి, జనవరి 28మేజర్ న్యూస్ సూర్య : పవిత్ర జంపన్నవాగులో స్నానం కోసం దిగిన ఓ భక్తుడు నీటి ప్రవాహంలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఘటన జాతరలోపాల్గొన్న భక్తుల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ (45) అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం అమ్మవార్ల దర్శనానికి మేడారం వచ్చాడు.సంప్రదాయం ప్రకారం జంపన్నవాగులో పుణ్యస్నానం ఆచరించేందుకు వాగులోకి దిగిన సమయంలో నీటిలో గల్లంతయ్యాడు. కళ్లముందే జరిగిన ఘటనతో కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల భక్తులు ఒక్కసారి షాక్ కు గురయ్యారు.



## నైన గుడి ఆలయాన్ని సందర్శించిన ఐత రాజిరెడ్డి

### శివరాత్రి ఉత్సవాలకు కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై పరిశీలన



మల్హర్, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూర్ గ్రామ పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న పురాతన కాలం నాటి ఆలయమైన శ్రీ నైన మహరామలింగేశ్వర గుడి లో ఫిబ్రవరి 15 న మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే శివ పార్వతుల కల్యాణ మహోత్సవ కార్యక్రమ నిర్వహణకు బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆలయాన్ని పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సకల వసతులు సమకూర్చడం కోసం ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించి కమిటీ సభ్యులతో పలు అంశాల పై ఆయా ఏర్పాట్ల కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ, ఆలయ కమిటీ సభ్యులు గడ్డం లచ్చయ్య, కుంభం బాపు రెడ్డి, కటకం శ్రీనివాస్, గడ్డం లక్ష్మయ్య, సిద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విఫలమైన రెస్క్యూ టీం

## భయం భయంగా జంపన్న వాగులో భక్తుల స్నానాలు

## ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం ఉన్నప్పటికీ ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి



మంగపేట/మేడారం, జనవరి 28, సూర్య (మేజర్ న్యూస్):మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శనం చేసుకోవడం కోసం వచ్చే భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. కానీ బుధవారం రోజు జరిగిన ఘటనతో భక్తుల్లో భయం చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ (45) అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి మేడారం వచ్చాడు, పుణ్య స్నానం కోసం జంపన్న వాగులో దిగడంతో నీటిలో మునిగిపోయాడు. ఈ సమయంలో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం స్పందించి, వ్యక్తిని నీటిలో నుంచి బయటకు తీసినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది. జంపన్న వాగులో ఇటువంటి ఘటన ఇది రెండొవ సారి, ఇటీవల ముగ్గురు వ్యక్తులు మునిగిపోవడంతో వెంటనే స్పందించిన ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం ప్రాణాలతో వారిని బయకు తీసింది. కానీ బుధవారం జరిగిన ఘటనలో వ్యక్తి మృత్యు వాత పడటంతో భక్తులు జంపన్న వాగులో దిగడంకి భయ భ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఇటువంటి ఘటనలు పునరావృతం అవ్వకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మేడారం భక్తులు కోరుతున్నారు.



# అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. రవి

హనుమకొండ, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. రవి అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగేశ్వరరావు, పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులతో కలిసి జాతరలో ఏర్పాట్లు, నిర్వహణ అంశాల గురించి అదనపు కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ అగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా బాగుండాలని ఎంపీడీవో కు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పురాతనమైన పాంచాల ఆలయానికి మహర్దశ !

### ఆలయాన్ని సందర్శించిన పురావస్తు శాఖ అధికారులు

### ఆలయం వద్ద శిలాశాసనం...సొరంగమార్గం పరిశీలన

గీసుగొండ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని శాయం పేట హవేలీ గ్రామంలోని పురాతనమైన శ్రీ పాంచాల రాయస్వామి(శ్రీ కృష్ణ దేవాలయం)ఆలయానికి మహర్దశ రానుంది.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఆలయాన్ని సందర్శించినట్లు పురావస్తు శాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆర్కియాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పురాతన ఆలయాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కాకతీయుల కాలంలో నిర్మితమైన శ్రీ ఆది మహాలక్ష్మి సమేత పాంచాల ఆలయంను సందర్శించామని, ఆలయ చరిత్రను వివరించే శిలాశాసనాన్ని పరిశీలించినట్లు తెలిపారు.ఆలయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తించామని,ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.కాగా మార్చి నెలలో పిఎం మిత్ర పథకం లో ఎంపికైనా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ప్రారంభించడానికి ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే అవకాశం ఉన్నా నేపథ్యంలో,గ్రామానికి సమీపంలో ఉన్న ఈ చారిత్రక పాంచాల రాయస్వామి ఆలయాన్ని ప్రధాని మోదీ సందర్శించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని భారతీయ జనతా



పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ అధికారులను కోరారు.గతంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కి పురాతన ఆలయం గురించి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు.అలాగే స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆలయంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని మాజీ ఎంపీపీ ముంత కళావతి రాజయ్య యాదవ్ ఒక ప్రకటనలో కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ ,డిప్యూటీ డైరెక్టర్ మ్యూజియం పి.నాగరాజు,మ్యూజియం డిప్యూటీ డైరెక్టర్ (ఇంజినీర్) నర్సింగ్ నాయక్,అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి,గీసుగొండ మండల తహసీల్దార్ రియాజుద్దీన్,గ్రామ అధికారి అక్రమ్,మాజీ ఎంపీటీసీ కాగిత భిక్షపతి,వార్డు మెంబర్ జుల రమేశ్,గ్రామ పెద్దలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మున్సిపల్ లో ఊపందుకున్న కాంగ్రెస్ విస్తృత ప్రచారం

### 6వ వార్డ్ లో ఎమ్మెల్యే యశశ్విని ఝూన్సీ రెడ్డి ఇంటింటి ప్రచారం

తొర్రూర్ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూరు పట్టణంలోని 6వ వార్డులో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశశ్విని ఝూన్సీ రెడ్డి ఇంటింటి విస్తృత ప్రచారం నిర్వహించారు. బుధవారం వార్డులోని ప్రతి గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అయినా పెదగాని కళావతి-సోమన్న గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్విని ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, ఆమె పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యమూలంగా





తొర్రూర్ మున్సిపల్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ కేంద్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే మళ్లీ జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో 'అవ్వక బువ్వ పెట్టలేనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేపిస్తానన్న చందంగా' ఎన్నికల్లో పోటీ చేయుటకు వస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. కావున బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పే విధంగా ఈ ఎన్నికలు ఉండాలని, పట్టణ కేంద్రంలో 16 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి, పాలకుర్తి ప్రజల పౌరుషాన్ని మరొకసారి నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె



తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కళావతి-సోమన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి, వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు.6వ వార్డును అన్ని రంగాల్లో తీర్చిదిద్ది,మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.వార్డులోని అర్హులైన పేదలందరికీ త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కేవలం అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వెంకన్న యాకయ్య కృష్ణమూర్తి స్థానిక కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు 6వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

### రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
### మీడియా ప్రతినిధులకు టీ షర్ట్ లను పంపిణీ చేసిన మంత్రి సీతక్క

మేడారం, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు.జాతర కు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం





కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని తెలిపారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి. ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వర్ధన్నపేట జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మున్సిపలిటి ఎన్నికలు నిబంధనల మేరకు పకడ్బందిగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపలిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యశారద, ఆర్డివో సుమ వేరు వేరుగా – పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నామినేషన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అభ్యర్థులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాటు సమర్ధవంతంగా చేపట్టాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు ఎవ్వరు విస్మరించవద్దన్నారు. ఎన్నికల నియమవళి విస్మరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఉమ్మడి సుధీర్కుమార్, తహశీల్దార్ విజయ్సాగర్, ఎంపిడివో వెంకటరమణ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## పరకాలలో తొలిరోజు ఐదు నామినేషన్లు



పరకాల, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పురపాలక సంఘంలో 22 వార్డులకు నామినేషన్ల పర్వం బుధవారం ప్రారంభమైంది. 22 వార్డులకు గాను అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించేందుకు ఏడు కౌంటర్లను ఏర్పాటు చేయగా రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరించారు. తొలి రోజు 7,11,16,18,20 వార్డులకు ఒక్కో నామినేషన్ చొప్పున ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, పురపాలక కమిషనర్ అంజయ్య, తహసీల్దార్ విజయలక్ష్మి పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు.



## వరంగల్ లోని చారిత్రక ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
### వరంగల్ కోటలో నూతన పురావస్తు
### మ్యూజియం అభివృద్ధిపై సమీక్ష

వరంగల్ , జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ లోని చారిత్రక దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.వరంగల్ కోటలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పురావస్తు మ్యూజియం అభివృద్ధి పనులపై బుధవారం హనుమకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, ఇతర అధికారులతో కలిసి మ్యూజియం అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్పాయ్, సీపీవో అజిత్ రెడ్డి, పురావస్తు శాఖ అధికారులు, కార్యదర్శి అరవింద్ ఆర్య, తదితరులు పాల్గొని, వరంగల్ను టూరిజం హబ్గా తీర్చిదిద్దే దిశగా చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు





మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరంగల్ పురావస్తు మ్యూజియంను వరంగల్ కోటలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. వరంగల్ కోటతో పాటు పరిసర వారసత్వ ప్రాంతాల్లో చేపట్టవలసిన మరమ్మత్తులు, అభివృద్ధి పనుల అంచనాల కోసం కుడా ఇంజనీరింగ్ విభాగం, హెరిటేజ్ శాఖలు సంయుక్తంగా త్వరలోనే స్థల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. వరంగల్ కోటలోని మ్యూజియం అభివృద్ధి లో భాగంగా కాంపౌండ్ వాల్ నిర్మాణం, ల్యాండ్ స్కేపింగ్, విద్యుత్ సదుపాయాల కల్పన వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మొగిలిచర్లలోని ఏకవీర దేవాలయ పునరుద్ధరణ, శాయంపేటలోని పాంచాలరాయ ఆలయ అభివృద్ధి, వరంగల్ కోటలోని శంభుని గుడి పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. వరంగల్ నగరానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, వారసత్వ పరిరక్షణతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదపడే విధంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ , ఇంచార్జ్ టూరిజం ఆఫీసర్ అనిల్ కుమార్, తహసిల్దార్ శ్రీకాంత్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు




## హనుమకొండ చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమా

### బీఆర్ఎస్,బీజేపీ డిపాజిట్ల కోసం ఆరాటం

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ టౌన్, జనవరి 28 ,మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి అడ్డుకుంటే సహించేది లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారంహనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఅభివృద్ధి చేయకపోవడమే కాకుండా, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలపై ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ జైలు ఎదురుగా ఉన్న కల్పత సూపర్ బజార్ సహా పలు విభాగాల్లో భారీ అవినీతి జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. కల్పత సూపర్ మార్కెట్ ద్వారా నెలకు సుమారు రూ.1.20 లక్షల చొప్పున 24 నెలలు 28,80,000 ల నిధులను భినామి పేర్లతో పనిచేయకున్నా చేసినట్టు దుర్వినియోగం చేశారని తెలిపారు. ఆ నిధులను దోచుకుని ప్రజలకు ఉపయోగపడే పనులకు ఖర్చు చేయలేదని మండిపడ్డారు. గత పాలకుల కనుసన్నల్లో అవినీతి జరిగిందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. పని చేసే సిబ్బంది లేకపోయినా జీతాలు డ్రా చేశారని, పెట్రోల్ బిల్లులను డ్రైవర్ పేరిట సుమారు 9,65,000 లను , సభ్యత్వాల పేరిట కలిపి మొత్తంగా సుమారు రూ 50లక్షల నిధుల దుర్వినియోగం జరిగిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని తాను స్వయంగా పరిశీలించినప్పుడు అనేక అక్రమాలు బయటపడ్డాయని, సంబంధిత కమిటీలకు చట్టబద్ధత కూడా లేదని అన్నారు. ఈ అక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు భాగస్వాములుగా ఉన్నారని స్పష్టం చేశారు. మాడ వీధుల అభివృద్ధి పేరుతో గతంలో గుడిసె వాసులను ఇబ్బంది పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించిన ఎమ్మెల్యే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడితే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే ప్రభుత్వాన్ని మెప్పించి నిధులు వెంటనే మంజూరు చేసుకుని వచ్చి అభివృద్ధి చేస్తుంటే కులమతాలను రెచ్చగొట్టడం ఎందుకు అని, ఇంకా ఎన్ని రోజులు కులాలు, మతాలు పేరుతో రాజకీయ పబ్బం గడుపుతున్నారని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల తరపున హనుమకొండ చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు సవాల్ విసిరారు. గత పదేళ్లలో తీసుకొచ్చిన నిధులు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులపై బహిరంగంగా చర్చిద్దామని అన్నారు.ఎన్జీఓస్ కాలనీలో ఫంక్షన్లకు ప్రస్తుతం ప్రజలకు రూ.20 వేలకే సౌకర్యం కల్పిస్తున్నామని, గత ప్రభుత్వంలో అదే పనికి రూ.70 వేలు వసూలు చేసిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు.వడ్డేపల్లి,ఎన్జీఓస్ కాలోని ప్రజలు ఈ రోజు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపించారు.వినయ్ భాస్కర్ అభివృద్ధి నిరోధకుడిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిన్ను ఓడించాలని కుటుంబ సభ్యులే సొంతంగా ఖర్చు పెట్టి తిరిగిన విషయాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదని తెలిపారు.నువ్వు ఎమ్మెల్యే హయాంలో ఒక్కరోజైనా జిల్లా అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించావా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజల సమస్యలపై మాట్లాడకుండా, క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్ లేవు అని మాట్లాడిన నువ్వు అభివృద్ధి అనే మాటలు మాట్లాడితే సిగ్గుచేటు అన్నారు. ఒక్క అభివృద్ధి పని కూడా నియోజకవర్గానికి తీసుకురాలేదు.భద్రకాళి ఆలయ టెండర్ ఇంకా పూర్తికాలేదని, అయినా అవినీతి జరిగిందంటూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ భూమిని అక్రమంగా ఖబ్జా చేస్తే అధికారులు కూల్చుతుంటే దళితుడని,అన్యాయం చేస్తున్నాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.26 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు డిపాజిట్లు కాపాడుకోవడానికే పరిమితమవుతాయని వ్యాఖ్యానించారు. అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని, ఇవి సంఘ వ్యతిరేక చర్యలకంటే కూడా ప్రమాదకరమని హెచ్చరించారు.రాజకీయంగా శాశ్వత ఎమ్మెల్యేగా ఉండాలనే తాపత్రయం లేదన్నారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేయడమే తన లక్ష్యమని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న చరిత్ర, ప్రజల పట్ల బాధ్యతను ఇతర పార్టీలతో పోల్చలేమని చెప్పారు.తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని, అయినా వెనకడుగు వేయబోమని ఎమ్మెల్యే తేల్చిచెప్పారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయ శ్రీ,బ్లాక్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,బంక సంపత్,అంబేద్కర్ రాజు,అనుబంధ సంఘాల చైర్మన్ కు పెరుమాండ్ల రామకృష్ణ,రాజ్ కుమార్,శ్రవణ్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన నాయకులు

పరకాల, జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణం 1వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు బండారి సుగుణాకర్, 5వ వార్డుకు చెందిన యాట ప్రశాంత్ లు బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాము తిరిగి సొంత గూటికి చేరుతున్నామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## దుబ్బజాతర ఏర్పాట్లు పరిశీలించిన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

మల్హార్, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని దుబ్బపేట-చిన్నతూౌడ్ల గ్రామాల శివారులో ఉన్న దుబ్బజాతర శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలను బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సందర్శించి జాతర ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన త్రాగు నీరు, విద్యుత్, రోడ్డు తదితర సౌకర్యాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తహసీల్దార్ కె రవి కుమార్, ఎంపీడీవో క్రాంతికుమార్, సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తి, చిన్నతూండ్ల ఉప సర్పంచ్ పులి రామన్న, దుబ్బపేట పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, జాతర నిర్వాహకులు, పలువురు దుబ్బపేట, చిన్నతూండ్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రానికి పూర్వ విద్యార్థులు టీవీ బహుకరణ



చిట్యాల, జనవరి 28 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని భవిత పిల్లల కేంద్రానికి పూర్వ విద్యార్థులు ఎల్ఈడి టీవీని బహుకరించారు. 1999-2000 బ్యాచ్ కు చెందిన జెట్టి కుమార్, కొంక అశోక్, పోతుగంటి శ్రీధర్, మేడిపల్లి శ్రీనివాస్, చిలుముల రాజేందర్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లల వనరుల కేంద్రం భవిత పాఠశాలకు ఎల్ఈడి టీవీ ని ఎంఈఓ కొడెపాక రఘుపతి కి అందించారు. ఈ సందర్భంగా ఎంఏఓ కోడెపాక రఘుపతి మాట్లాడుతూ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దివ్యాంగుల పాఠశాలకు వారి సౌకర్యార్థం కోసం సేవాదృక్పథంతో ఎల్ఈడి టీవీ ని అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాజీపేట రవీందర్, ఐ ఎఫ్ ఆర్ పి సంద మహేందర్, ఉపాధ్యాయులు బండారి సదయ్య, గోపగాని భాస్కర్, వందన, కేర్ టేకర్ కళావతి, ఫిజియో థెరపిస్ట్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల, జనవరి 28 మేజర్ న్యూస్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ ను బుధవారం ఎంఈఓ కొడేపాక రఘుపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి నీలిమా రెడ్డి మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలని, సి పి ఎస్ ను రద్దు చేసి, ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంట్ ముందు నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొమ్మ రాజమౌళి, దాసారపు రాజయ్య, బుర్ర సదయ్య, గోపగాని భాస్కర్, సూదం సాంబమూర్తి, బుజ్జమ్మ, రాం నారాయణ, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలనోటిఫికేషన్ వచ్చిన ఖరారు కానీ అభ్యర్థుల జాబితా




### అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే తంతు అభ్యర్థుల ఖరారులో మల్ల గులాలు పడుతున్న అధికార ప్రతిపక్ష పార్టీలు

తొర్రూర్ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) : మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో అధికార ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ప్రకటనలో మల్ల గులాలు పడుతున్నారు. అభ్యర్థుల జాబితా ఇప్పటివరకు ఖరారు కాకపోవడంతో, రాజకీయ వర్గాల్లో పలు అనుమానాలకు తావిస్తోంది. గత 15 రోజుల క్రితం నుండే పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని తెలిసి కూడా అభ్యర్థుల జాబితాను అటు అధికార పార్టీ గానీ ఇటు ప్రతిపక్ష పార్టీ గానీ ప్రకటించకపోవడం శోచనీయం. నామినేషన్ గడు ఈనెల 30 తో మూయనుండగా, అభ్యర్థుల ఖరారు జాప్యం కావడం నామినేషన్ ప్రక్రియ ముందుకు కొనసాగపోవడం చర్చనీయాంశంగా మారింది. దీనికి కారణం టికెట్ దక్కని ఆశావాహుల బుజగింపులే దీనికి మూలమా అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయని పలు చోట్ల చర్చించుకుంటున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పలు స్థానాల్లో విజయం సాధించడంతో, మున్సిపల్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చే విధంగా పనిచేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనప్పటికీ అధికారపక్షం మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని సొంతం చేసుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. స్థానిక పట్టణ కేంద్రంలో వామపక్షాలు ఊసే కనిపించకపోవడం, మూడు నాలుగు వార్డులలో పోటీ చేసే యోచనలో ఉన్నట్టు సమాచారం. ఒకవైపు అధికారపక్షం అభివృద్ధి మంత్రంతో ఎన్నికల సరళిలో దూసుకు వెళ్తుంది, ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నిస్తుంది. ఈ మున్సిపల్ ఎన్నికల పోటీలో మున్సిపల్ చైర్మన్ పీఠం అధికార పక్షమా ప్రధాన ప్రతిపక్షం వైపు అనేది ఓటర్ మహాశయులు తేల్చాల్సి ఉంది.

## బండారి రాజు మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట, జనవరి 28 , మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు వంశరాజుల కాలనీకి చెందిన బండారి రాజు అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి నివాసానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుడి భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో తాము ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజు కాలనీ వాసులు ఎదుర్కొంటున్న





సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మాజీ జడ్పీటీసీ బానోతు సింగిలాల్, కాంగ్రెస్ నాయకులు చిటూరి అశోక్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిటూరి రాజు, స్థానిక నాయకులు యాకయ్య తదితరులతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదిగ జాగృతి సంఘం మండల కమిటీ ఎన్నిక



చిట్యాల జనవరి 28 మేజర్ న్యూస్: మాదిగ జాగృతి సంఘం మండల కమిటీని బుధవారం సంఘం జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు, పుల్ల అశోక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ జాగృతి సంఘం మండల అధ్యక్షులుగా నద్దునూరి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా దాసారపు సృజన్ కుమార్, ప్రధాన కార్యదర్శు లుగా నేరెళ్ల రమేష్, కండె రమేష్, కార్యదర్శి గా మట్టెవాడ కుమార్, కోశాధికారిగా రత్న రమేష్, కార్యవర్గ సభ్యుడుగా పర్లపల్లి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మాదిగ జాగృతి సంఘం మాదిగ ల సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో మాదిగ సమాజాన్ని ఉన్నతీకరించుకోవడం కోసం నిర్మాణం చేయడం జరిగిందన్నారు. మాదిగ జాగృతి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

## కొయ్యూర్ లో ఉచిత వైద్య శిభిరం



మల్హార్, జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీలో బుధవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లె భక్తుల సౌకర్యార్థం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం – కొయ్యూరు పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర వెళ్లే భక్తులకు ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ హజరై మాట్లాడారు. జాతర సందర్భంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సేవలందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఆరోగ్య శాఖకు వైద్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, వైద్యా ధికారి డాక్టర్ నిహారిక, వార్డ్ సభ్యులు లాకావత్ లక్ష్మి, తిరుపతి, శేషివర్ధన్,రవళి, సారమ్మ, శ్యామల, మధుసూదన్, మమత, రాము, బాపురెడ్డి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్



గీసుగొండ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని గీసుకొండ నర్సరీ పనులను స్థానిక సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామములోని ప్రతి కుటుంబానికి 6 మొక్కల చొప్పున అందించేందుకు పండ్లను,పూలను ఇచ్చే మొక్కలను నర్సరీలో పెంచేందుకు పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గ్రామములో రోడ్ల కిరువైపుల,ప్రభుత్వ స్థలాల తో పాటు,కార్యాలయ ఆవరణ లలో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.2026–2027 సంవత్సరానికి గాను 50 వేల మొక్కల పెంపకం టార్గెట్ పెట్టుకున్నట్లు రాజ్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమములో ఎపిఓ చంద్ర కాంత్, పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్ర ప్రసాద్,ఈసీ శ్రీలత,టిఏ సుష్మా, ఉప సర్పంచ్ కోట ప్రమోద్,రాజేష్,రాజేంద్ర,షరీఫ్,ఆలీ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర ఏర్పాట్లు అభినందనీయం: భక్తుల హర్షం



## తక్కువ సమయంలో దర్శనం క్యూ లైన్ ఇబ్బందులు లేవు

మేడారం28జనవరి మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందని, భారీ రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా, క్యూ లైన్లోఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగుతోందని భక్తులు పేర్కొంటున్నారు.క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, పోలీసులు, వాలంటీర్ల నిరంతరం మార్గనిర్దేశం చేయడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టడం లేదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, స్వల్ప వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అలాగే, మేడారం చేరే రహదారులు వెడల్పుగా, సౌకర్యంగా ఉండటంతో వాహనాల రాకపోకలు సులభంగా సాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని భక్తులు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి గద్దెల వరకు స్పష్టమైన దారి సూచనలు ఏర్పాటు చేయడంతో దారి తప్పే పరిస్థితి లేకుండా ఉందని పేర్కొన్నారు.భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ వైద్య సేవలు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా అమలవుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉండటం భక్తులకు భరోసానిస్తోందని తెలిపారు. మొత్తంగా, భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు ప్రశంసనీయమని, అధికారుల సమన్వయంతో ఈసారి మేడారం జాతర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సాగుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్యకర్తల సమిష్టి కృషి బిఆర్ఎస్ విజయం ఖాయం



వర్ధన్నపేట జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తల సమిష్టి కృషితో విజయం సాధదించడం ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెం దిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుజ్జ వీరరఘువరావు (వీరన్న) మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్రావు సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరన్నకు దయాకర్రావు గులబి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్రావు మాట్లాడేతూ వర్ధన్నపేట మున్సిపలిటి ఎన్నికల్లో బిఆర్ఎస్ జెం డా ఎగురవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ చింతల యాదగిరి, పార్టీ మండల అద్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, గుజ్జ గోపాల్రావు, కొమాండ్ల ఎలేందర్రెడ్డి, సిలువేరు రాజు, తదితరులు పాల్గోన్నారు.



# మున్సిపల్ పరిధిలో దాఖలు కానీ నామినేషన్లు

### జిల్లాఎన్నికల సహాయ అధికారి వక్కల శ్యాంసుందర్



తొర్రూర్ జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ ప్రకారం తోర్రూరు మునిసిపాలిటీ పరిదిలోని 16 వార్డులకు సంబంధించిన ఎలక్షన్ నోటిసు ఫారం నెంబర్ 1 ప్రకారం పబ్లికేషన్ చేయబడిందని జిల్లా ఎన్నికల సహాయ అధికారి వక్కల శ్యాంసుందర్ తెలిపారు. బుధవారం తొర్రూర్ మున్సిపల్ పరిధిలో 16 వార్డులకు సంబంధించి ఒక్కటి కూడా నామినేషన్లు దాఖలు కాలేదని పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గణేష్ తహాశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన కారు



కన్నాయిగూడెం, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య): కన్నాయిగూడెం మండలంలో బైక్ ను కారు డీ కొట్టిన సంఘటన బుట్టాయిగూడెం సమీపం లో చోటుచేసుకున్నది స్థానికులు తెలిపిన సమచారం మేరకు బైక్ పై చేను వద్దకు వెళ్లి వస్తున్న బొలిశెట్టి సాంబయ్య బైకు ను ముప్పన పల్లి నుండి వస్తున్న కారు మూలమలుపు కావడంతో బైకు ను డీ కొట్టడం తో బైకు పై వస్తున్న సాంబయ్య కు తీవ్ర గాయాలు కావడంతో 108 కి సమాచారం ఇవ్వగా హుటా హుటిన ఏటూరు నాగారం హాస్పిటల్ కి తీసుకెళ్ళారు . పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి హన్మకొండ ఓ ప్రైవేటు ఆసుపత్రి కి తీసుకెళ్ళారాని సమచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# భక్తుల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం




### మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్), జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలపరిధిలోని శ్రీపతిపల్లి-కొండాపూర్, లింగంపల్లి, శ్రీ సమ్మక్క-సారక్క జాతరలకు వచ్చే భక్తుల కోసం మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన త్రాగునీటి సరఫరా సౌకర్యాలను, అలాగే తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, హై మాస్ ఫ్లడ్ లైట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ప్రారంభించారు.ముందుగా అమ్మవార్లను దర్శించుకొని ఎత్తు బంగారం మొక్కును చెల్లించారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భక్తుల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నిర్వహించే శ్రీ సమ్మక్క-సారక్క జాతరలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాతర నిర్వహణకు సంబంధించి త్రాగునీటి సరఫరా, విద్యుత్ ఏర్పాట్లు, మరుగుదొడ్లు, రహదారి మరమ్మత్తులు, లైటింగ్, పారిశుధ్య చర్యలు, వైద్య శిబిరాలు, పోలీస్ బందోబస్తు వంటి అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,



అవసరమైన చోట్ల విశ్రాంతి కేంద్రాలు, షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలోచిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,జాతర ఛైర్మెన్ లు యోగానంద రెడ్డి,కళ్ళకోల శ్రీనివాస్,సర్పంచ్ నీల కరుణాకర్, భూక్యా సునీతా లాలు నాయక్,ఏడవెల్లి లావణ్య మల్లారెడ్డి, ఉప సర్పంచ్ పశుల వెంకటేష్,మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్,చిల్పూర్ గుట్ట డైరెక్టర్ వేముల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకుడు పోలేపెల్లి రంజిత్ రెడ్డి,మాజీ జడ్పిటిసి భూక్య స్వామినాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో ఎదురుకోళ్ల సందడి



మేడారం (హనుమకొండ), జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: మేడారం జాతర లో ఎదురుకోళ్ల సందడి తో శివశక్తుల పూనకాలతో పులకించి పోతుంది. శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పసిపిల్లలు, వృద్ధులు ప్రతి ఒక్కరూ జై సమ్మక్క తల్లి జై సారక్క తల్లి అంటూ నినాదాలు చేస్తూ భక్తి భావంతో పులకించిపోతూ ముందుకు సాగుతున్నారు

### మేడారం జాతరలో మిస్సింగ్ క్యాంపు సేవలు హర్ష నీయం: డి.డబ్ల్యు.ఓ ప్రేమలత

మేడారం జనవరి 28మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మిస్సింగ్ క్యాంపు సేవలు భక్తులు మెచ్చుకునే విధంగా ఉన్నాయని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత తెలిపారు.జాతర లో రద్దీ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో భక్తులు తమ చిన్న పిల్లలను వృద్ధులను జాగ్రత్తగా చూసుకుంటూ అమ్మవార్లను దర్శించుకొని క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకునే విధంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భక్తులు సౌకర్యార్థం జాతరలో 6 చోట్ల మిస్సింగ్ క్యాంపులుఏర్పాటు చేశామని తెలిపారు. జంపన్న వాగు సులాబ్ కాంప్లెక్స్, ఆర్ టీ సి బస్సు స్టాండ్,గ్రామపంచాయతీ వద్ద,చిలుకల గుట్ట రోడ్,గద్దెల వెలుపల వైపు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులు వారి వెంట వచ్చే వృద్ధులు,చిన్న పిల్లల చేతులపై ఫోన్ నెంబర్ రాసి ఉంచాలని ఎవరైన తప్పిపోతే వారిని గుర్తించడం సులువు అవుతుందని శిబిరం నిర్వాహకులు తెలిపారు.

# మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

### బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్, జనవరి 28,మేజర్ న్యూస్ (సూర్య):రాబోయేస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండానే ఎగరడం ఖాయమని బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజయ్య మాట్లాడారు. సోషల్ మీడియాలో తాను పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నది కడియం శ్రీహరి అని ఆరోపించారు. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో అత్యధికంగా నాయకులను తయారు చేసిన ఘనత తనదేనని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. కడియం శ్రీహరికి చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తనకు బీఫామ్ రాదని అంటూ ప్రచారం చేస్తున్నా కడియం శ్రీహరి నీవు రాజీనామా చేసిన మరుక్షణమే బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ తీసుకువచ్చి నీ ముఖాన కొడతా అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. తనను రాజకీయంగా సమాధి చేయాలనే ఆదేశాలు కేసీఆర్ నుంచి ఉన్నాయంటూ వస్తున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడి రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కడియం శ్రీహరి అని విమర్శించారు. ఆరూరి రమేష్ తన వ్యక్తిగత కారణాలతో పాటు అనుచరుల కోరిక మేరకు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.



రమేష్ను తన తమ్ముడిగా భావిస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని రాజయ్య వెల్లడించారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో స్టేషన్ ఘనాపూర్ గడ్డపై ఎగిరేది బిఆర్ఎస్ జెండానేనని ఆయన మరోసారి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కనకం గణేష్, నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి,కుంభం కుమారస్వామి, గుర్రం యేసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలవేళ బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

- మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపు దిశగా బిఆర్ఎస్
- దూసుకుపోతున్న కారు గుర్తు
- మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట జనవరి 28,సూర్య (మేజర్ న్యూస్) : రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ మరియు వారి అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరిక.మాజీ జెడ్పిటిసి పెండం రాజేశ్వరి మరియు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినూకల రాజు, యువ నాయకుడు పెండం శివానంద్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక.జిల్లాపెల్లి దినేష్, రాష్ట్ర యూత్ సభ్యులు వైఎస్సార్సీపీ లాలు నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైయస్సార్సీపి గాండ్ల రాజు, మేడం శీనన్న,కుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ,కారు గుర్తు గెలుపు కోసం ఏకమవుతున్న మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు.6 గ్యారంటీలో 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. అభివృద్ధికి నిధులు ఉన్నప్పటికీ రెండు సంవత్సరాలుగా నర్సంపేట మున్సిపాలిటీని నిర్లక్ష్యం చేసిన ఎమ్మెల్యే మున్సిపాలిటీ ఎన్నికల కోసం అభివృద్ధి చేస్తున్నామంటూ ఒక్క రోడ్డుకు మూడు శిలాఫలకాలతో నర్సంపేట ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారు. తెచ్చిన జీవోలను చెల్లనివి అని దుష్ప్రచారం చేసి కోర్టుల చుట్టూ తిరిగి నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు కుల సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు, మీ ప్రభుత్వమే ఆ జీవోకు కొనసాగింపుగా ఎల్ఓసిని విడుదల చేసింది నియోజకవర్గంలోని 36 కుల సంఘాలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి.ప్రజల సంపదతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని శ్రీమాతా కన్స్ట్రక్షన్స్ కార్యాలయంగా మార్చినారు జెసిబిలు, ట్రాక్టర్లు ,ట్రిప్పర్లతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని నియోజకవర్గ ప్రజలకు దూరం చేశారు .ప్రజా సంఘాల వారికి ,కుల సంఘాల వారికి రాజకీయ పార్టీలకు ,అన్ని వర్గాల ప్రజలకు నిలయంగా ఉన్నా గెస్ట్ హౌస్ ను క్యాంపు కార్యాలయం చేసుకొని నియోజకవర్గంలో ప్రజాస్వామ్య విలువలను లేకుండా చేశారు. నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలు శాంతిని, సంక్షేమాన్ని, అభివృద్ధిని కోరుకుంటున్నారు ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు, దందాలకు ,దౌర్జన్యాలకు ముగింపు పలకనున్నారు .ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, రాయి డి రవీందర్ రెడ్డి,ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, మాజీ ఎంపీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ యూత్ కన్వీనర్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, మరియు నియోజకవర్గ నాయకులు, పట్టణ పార్టీ నాయకులు, అన్ని వార్డుల అధ్యక్షులు ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలి

## - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవీంద్ర నాయక్

ఆత్మకూరు జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర, అగ్రం పహాడ్ జాతర వెళ్లే భక్తులకు ఎలాంటి వైద్య పరమైన సహాయం అవసరమైనా అందించడం మన బాధ్యత అని , చికిత్సకు అవసరమైన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవీంద్ర నాయక్ సూచించారు. బుధవారం ఆయన జాతర కోసం ప్రత్యేకంగా కటాక్షపూర్ లోఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరమును సందర్శించి ఆత్మకూరు మండల వైద్యాధికారి డాక్టర్ కె. స్పందనతో క్యాంపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మేడారం ప్రధాన రహదారిలో ఉన్న ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24/7 సేవలు అందించాలని ,108 మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ తో సమన్వయంతో పనిచేయాలన్నారు. హనుమకొండ జిల్లాలోని మినీ సమ్మక్క సారలమ్మ జాతరతో పాటు బస్ స్టేషన్ రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన (22) వైద్య శిబిరాలలో భక్తులకు మెరుగైన సేవలందించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచన లకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు డాక్టర్ కె. స్పందన తెలియజేశారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎ. అప్పయ్య అగ్రంపహాడ్ జాతరను సందర్శించి తగు సూచనలు అందించినట్లు అలాగే డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి ఆత్మకూరు మండలంలోని (6) వైద్య శిబిరాలను సందర్శించినట్లు డైరెక్టర్ కు తెలిపారన్నారు. డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి భక్తులకు సూచనలు ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించినట్లు అలాగే అగ్రంపాడు ప్రధాన వైద్యశాలలో (10) పడకలు మరియు అన్ని అత్యవసర మందులతో పాటు ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఆరోగ్య ప్రదర్శనశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ నర్సింగరావు,జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టీ. మాధవరెడ్డి ,జునేడి, హెచ్ ఈ ఓ కే.సంపత్ లు కావలసిన ఏర్పాట్లలో పాల్గొన్నారు




# బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని మృతి

- నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటు
- కుటుంబానికి అండగా ఉంటానన్న ఎర్రబెల్లి దయన్న



కొడకండ్ల,జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలం మొండ్రాయి ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దౌపాటి. నర్సయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి తో మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు, తదితరులు ఉన్నారు.

# శ్రీ వేద హాస్పిటల్ ప్రారంభోత్సవం అభినందనీయం

## - సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ - అనిల్



దంతాలపల్లి,జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ వేద హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుదవారం కుమ్మరికుంట్ల గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ– అనిల్ స్థానిక నాయకులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వేద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ చిర్ర మహేష్ గౌడ్ స్కిన్, అర్థో సమస్యలతో బాధపడే రోగులకు నాణ్యమైన వైద్యం అందించే ఉద్దేశంతో హాస్పిటల్ ను ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు.దంతాలపల్లి మండల ప్రజలు హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దైద ఉప్పలయ్య, కారుపోతుల శ్రీనివాస్,కొలనుపాక వీరస్వామి వల్లపు రవి, గంధసిరి లక్ష్మయ్య,మద్దిరాల వీరస్వామి, జక్కి కోటేష్,రాచకొండ మధు,కోడి వెంకన్న, మంగి సంపత్, దుబ్బాకుల సంపత్,కోట యాకయ్య పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

## - దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్



దేవరుప్పుల జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ పరిధిలోని వాగులో నుండి గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్ట పరశురాములు ట్రాక్టర్ లో ఎలాంటి ప్రభుత్వం అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సైతం జప్తు చేసుకుంటామని ఎస్ఐ వెల్లడించారు.

# ఆత్మకూరులో మేడారం భక్తులకు మహా అన్నదానం

## - ఆత్మకూరు కేంద్రంగా మూడు రోజుల మహా అన్నదాన వితరణ
## - వెనిశెట్టి శశిధర్ ఉదారతకు ప్రశంసలు





ఆత్మకూరు, జనవరి 28, మేజర్ న్యూస్ (సూర్య): మేడారం సమ్మక్క-సారలమ్మల మహాజాతరకు వెళ్లే భక్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఆత్మకూరు మండల కేంద్రంలో అరుదైన సేవా కార్యక్రమం కొనసాగుతోంది. ప్రముఖ దాత వెనిశెట్టి శశిధర్ ఆధ్వర్యంలో, ఆత్మకూరు సూర్య మెస్ సౌజన్యంతో భక్తుల కోసం ఏర్పాటు చేసిన 'మహా అన్నదాన సత్రం' భక్తుల పాలిట నిజంగా అక్షయపాత్రగా మారింది. ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు కెనరా బ్యాంక్ పక్కన నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం మేడారం వెళ్లే, తిరిగి వచ్చే వేలాది భక్తులకు ఉపశమనం కలిగిస్తోంది. రద్దీ, అలసట, ఖర్చుల భారం మధ్య ఈ ఉచిత భోజనం భక్తులకు ఎంతో ఊరటనిస్తోంది. ప్రత్యేకత ఏమిటంటే... ఇది ఒక్కసారి చేసిన సేవ కాదు. వరుసగా మూడో ఏడాది కూడా నిరంతరాయంగా ఈ అన్నదానాన్ని నిర్వహిస్తూ వెనిశెట్టి శశిధర్ తన సేవాభావాన్ని చాటుతున్నారు. తన సంపాదనలో భాగాన్ని ప్రజా సేవకు అంకితం చేస్తూ, అమ్మవారి భక్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ కారణంగానే స్థానికులు ఆయనను అభిమానంగా 'అపర అన్నదాత'గా కొనియాడుతున్నారు. జాతర వేళ హోటళ్లలో ధరలు పెరిగే పరిస్థితుల్లోనూ, "సూర్య మెస్" నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని ఉచితంగా అందించడం విశేషంగా నిలుస్తోంది. "సేవయే పరమార్థం" అనే నమ్మకంతో, వెనిశెట్టి శశిధర్ స్వయంగా వడ్డనలో పాల్గొంటూ భక్తులను ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మేడారం వెళ్లే భక్తులకు సేవ చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాము. అమ్మవారి ఆశీస్సులతో ఈ అన్నదానం కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.

విజ్ఞప్తి:ఆత్మకూరు మీదుగా మేడారం వెళ్లే భక్తులందరూ కెనరా బ్యాంక్ పక్కన ఏర్పాటు చేసిన ఈ మహా అన్నదాన కేంద్రాన్ని సందర్శించి, భోజన ప్రసాదాన్ని స్వీకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభూ వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 28మేజర్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభూ వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నుండి పోటీ చేయదలచిన అభ్యర్థులకు మున్సిపాలిటీ ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్గి వుండాలని కోరారు. ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ అనేది చాలా కీలకమని మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయదలచిన ప్రతి అభ్యర్థి నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా సరిచూసుకోవాలని అన్నారు.రాష్ట్ర పార్టీ పెద్దల ఆదేశానుసారంగా బీఫాములు జారీ చేయడం జరుగుతుందని,ఎవరికి బి ఫామ్ వచ్చిన పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికలు కన్వీనర్ గడ్డం అశోక్,స్టేట్ కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ శర్మ, సీనియర్ నాయకులు మాధవపెద్ది శశివర్ధన్, రెడ్డి,మున్సిపాలిటీ అసెంబ్లీ కో కన్వీనర్ బోనగిరి గంగాధర్,సందీప్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఓర్సు పద్మావతి,జిల్లా కార్యదర్శి దార ఇందు భారతి, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్,పసుపులేటి నవీన్ నాయుడు, జిల్లా ఆఫీస్ సెక్రెటరీ పల్లె సందీప్,పట్టణ జనరల్ సెక్రెటరీ రవికుమార్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఫిబ్రవరి 3న కార్మిక సంఘాల జిల్లా సదస్సు జయప్రదం చేయండి

## – సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 28మేజర్ న్యూస్): ఫిబ్రవరి 3న జరిగే కార్మిక సంఘాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం తెచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.టి యు సి ఐ జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎస్.కె మదర్ ,ఏఐటియుసి జిల్లా జిల్లా నాయకులు వెలుగు శ్రావణ్ లు మాట్లాడుతూ ఫిబ్రవరి 3న జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు.ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల కార్మికులను భాగస్వాములు చేయటానికి జరుగుతున్న జిల్లా సదస్సులో అన్ని వర్గాల కార్మికులు పాల్గొని తమ నిరసనలు తెలియజేయాలని వారు కోరారు.సామ్రాజ్యవాద బహుల జాతి కంపెనీలకు అనుకూలంగా తీసుకువచ్చిన లేబర్ కోర్స్ కార్మికులు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులను కాల రాస్తున్నాయని అన్నారు. రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమస్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు ఫిబ్రవరి 3న సిఐటియు ఆఫీసులో జరుగుతున్న సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళ కంటి సూర్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కె భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజేశ్వరి వృద్ధాశ్రమంలో మేధాన్ష్ పుట్టినరోజు వేడుకలు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 28 మేజర్ న్యూస్): జనగామ కొడకండ్ల మండలానికి చెందిన దాతలు కొలిపాక నరేష్ -- మౌనిక దంపతులు, తమ ముద్దుల కుమారుడు కొలిపాక మేధాన్ష్ యొక్క మొదటి పుట్టినరోజు సందర్భంగా, జనగామ జిల్లా గర్నిగడ్డలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటి పుట్టినరోజు సందర్భంగా దాతలు కొలిపాక నరేష్ - మౌనిక, సుమారు రూ.4,000/- విలువైన నిత్యవసర వస్తువులను వృద్ధాశ్రమంలో నివసిస్తున్న దాదాపు 20 మంది వృద్ధులకు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం కూడా నిర్వహించారు. కార్యక్రమ ఏర్పాట్ల నిమిత్తం ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు తక్షణమే స్పందించి, ప్యారా లీగల్ వాలెంటరీ బేతపూడి శేఖర్ గారిని సంప్రదించగా, అన్ని ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేయడం జరిగింది. కొడకండ్ల నుంచి ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ బృందం జనగామకు వెళ్లి వృద్ధుల బాగోగులు తెలుసుకొని, వారితో మాట్లాడిన సందర్భంగా చాలా దయనీయమైన పరిస్థితుల్లో వారు జీవనం సాగిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. కొడుకులు, కూతురులు మంచి ఉద్యోగాల్లో ఉన్నప్పటికీ తల్లిదండ్రులను పట్టించుకోకుండా వృద్ధాశ్రమాల్లో వదిలివేస్తున్న పరిస్థితి సభ్యులను కలచి వేసింది. ఈ సేవా కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సభ్యులు చెన్న ఉపేందర్ , ప్యారా లీగల్ వాలెంటరీ బేతపూడి శేఖర్ ,అలాగే బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు పసునూరి అరుణ్ గోపాల్, పసునూరి సురేష్ పాల్గొని అన్నదానం, పండ్ల పంపిణీ, నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ, కొడకండ్ల మండలానికి చెందిన దాతలు కొలిపాక నరేష్ - మౌనిక దంపతులు తమ కుమారుడి మొదటి పుట్టినరోజును ఇలాంటి వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమంగా నిర్వహించడం అత్యంత అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సేవలు చేసే దాతలకు భగవంతుని దీవెనలు తప్పక ఉంటాయని అన్నారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# ఉత్సాహంగా సాగిన ‘సీఎం కప్ 2026’ మండల స్థాయి క్రీడలు

## - విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన ఎంపిడిఓ కే. శివశంకర్ రెడ్డి





లింగాలఘణపురం జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండల కేంద్రంలో ‘సీఎం కప్ 2026’ క్రీడలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల స్థాయి క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ క్రీడల్లో భాగంగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. హోరాహోరీగా సాగిన ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు మరియు క్రీడాకారులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపిడిఓ కే. శివశంకర్ రెడ్డి మరియు మండల విద్యాధికారి విష్ణుమూర్తి బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. వీరు త్వరలో ఘన్?పూర్ స్టేషన్ కేంద్రంగా నిర్వహించబోయే నియోజకవర్గ స్థాయి పోటీలలో మండల ప్రతినిధులుగా పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో రాణించి మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, క్రీడాకారులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ





దంతాలపల్లి, జనవరి 28 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నగేష్ అధ్యక్షతన బుధవారం లయన్స్ క్లబ్ అఫ్ సేవా తరుణి తొర్రూర్ అధ్యక్షురాలు లయన్ శ్రీదేవి, ప్రతి నిధులు లయన్ మంజుల,లయన్ రజిని,లయన్ ఉమల ఆధ్వర్యంలో సుమారు 98 మంది విద్యార్థులకి నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్,మరియు అంగన్వాడీ పిల్లలకు పలకలు,పండ్లు,బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేశారు.స్కావెంజర్ లక్ష్మి,పద్మ, అంగన్వాడీ టీచర్ శ్రీమతమ్మ లకు చీరలను పంపిణీ చేసి శాలువాతో సన్మానం చేశారు.ఉపాధ్యాయులకు జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెట్టి మహేశ్వరి, ఉపసర్పంచ్ జెట్టి ఆజాద్ చంద్రశేఖర్,పంచాయతీ సెక్రటరీ మల్లికార్జున స్వామి,పాఠశాల ఉపధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో పార్టీలో చేరిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే సాధం మదన్ మోహన్ యాదవ్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 28 మేజర్ న్యూస్): ఎమ్మెల్యే నాయకత్వంలో బిఆర్ఎస్ లోకి జనగామ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సాధం మదన్ మోహన్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నూతన సభ్యుడు/కార్యకర్త జనగామ జిల్లా చిటకోడూరు మండల సాదశీ మదన్ మోహన్ యాదవ్ బి.ఆర్.ఎస్ పార్టీలోకి నేడు భారత రాష్ట్ర సమితి పార్టీ సిద్ధాంతాలకు, కే చంద్రశేఖర్ రావు నాయకత్వానికి ఆకర్షితుడనై, మన ప్రియతమ నాయకులు కే. తారక రామారావు కేటీఆర్ అడుగుజాడల్లో నడవాలని నిశ్చయించుకున్నాను. గతంలో ఏ రాజకీయ పార్టీలోనూ లేని నేను, నేడు అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నన్ను పార్టీలోకి ఆహ్వానించి, ఈ అవకాశం కల్పించినందుకు జనగామ శాసనసభ్యులు పల్లారాజేశ్వర్ రెడ్డి కి, జిల్లాస్థాయి నాయకులకు, పట్టణ స్థాయి నాయకులకు, మండల స్థాయి నాయకులకు, గ్రామస్థాయి నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, ఈ కార్యక్రమంలో జనగామ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాడి పెల్లి ప్రేమలత రెడ్డి , చీటాకోడూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కొమురయ్య యాదవ్ ,మాజీ ఉపసర్పంచ్ చిన్ని పెల్లి శ్రీలత, గ్రామ సర్పంచ్ కూకట్ల యాదగిరి యాదవ్, ఉప సర్పంచ్ మారగోని చంద్రకళగౌడ్, వంగపల్లి కుమార్, ఆరేళ్ల నరేష్ యాదవ్, మారగొని నవీన్ గౌడ్, పేర బోయిన కార్తీక్ యాదవ్ పాల్గొన్నారు. నాపై నమ్మకం ఉంచి పార్టీలోకి ఆహ్వానించినందుకు, మీ మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. పార్టీ బలోపేతానికి మీతో కలిసి నడవడానికి నేను సిద్ధంగా ఉన్నాను క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తగా నన్ను ఆదరించినందుకు ధన్యవాదాలు. ముమ్మందు పార్టీ అభివృద్ధికి, తెలంగాణ ప్రగతికి నా శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్న సాధం మదన్ మోహన్ యాదవ్.

# బియస్పిపార్టీ ముప్పై స్థానాలలో పోటీ

## - నియోజకవర్గ అధ్యక్షులు వద్లూరి రామక్రిష్ణచారి



నర్సంపేట జనవరి 28, సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో గల 30 కౌన్సిలర్ వార్డులో,రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ అన్న ఆదేశాల మేరకు అన్ని వార్డుల్లో అభ్యర్థులను పోటీ చేపిస్తూ బుధవారం నర్సంపేట మున్సిపాలిటీ కేంద్రంలో బీఎస్పీ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు వడ్లూరి రామక్రిష్ణచారి ఆధ్వర్యంలో బీఎస్పీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీఎస్పీ జోనల్ ఇన్చార్జ్ వైనాల కార్తీక్ మరియు విశిష్ట అతిథులు వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు, జిల్లా ఇంచార్జి జున్ను అనిల్ హాజరై నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. నర్సంపేట మున్సిపాలిటీ 30 వార్డుల అభ్యర్థులతో కలిసి మాట్లాడటం జరిగింది. బీఎస్పీ పార్టీ నుండి ప్రతివార్డులో ప్రజల ముందుకు ఏనుగు గుర్తు వెళ్తుంది. బీఎస్పీ పార్టీ గెలుపు దిశగా ముందుంటామని అభ్యర్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులు పోలేపాక శ్రీధర్ మొలుగూరి బుచ్చి మల్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



గార్ల, 28 జనవరి సూర్య (మేజర్ న్యూస్) : మండల కేంద్రంలోని విద్యా భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర-2026 క్యాలెండర్లు బుధవారం ఎం ఈ ఓ మంకిడి వీరభద్రరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దబోయిన జోగయ్య, మోకాళ్ళ రామచంద్రు, జబ్బ వీరాస్వామి, ఎట్టి రామ కృష్ణా, ఉండ శోభారాణి, ఈసం బయమ్మ, తాటి అన్నపూర్ణ, సరస్వతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

## - సర్పంచ్ రామ్ సింగ్



గార్ల, 28 జనవరి సూర్య (మేజర్ న్యూస్) : పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహారించాలని కిష్టాపురం సర్పంచ్ గంగావత్ రామ్ సింగ్ అన్నారు. బుధవారం ఉదయం నుంచి ఆ పంచాయతీలోని ప్రతి ఇంటికి స్వయంగా కాలి నడకన తిరుగుతూ.. ప్రభుత్వం వేసిన పంపులు ఉన్నాయా.. లేవా.. ఉంటే నీళ్ళు సరిపడ వస్తున్నాయా అంటూ.. అడిగి తెలుసుకున్నారు. ఇంటి, పంపు పన్నులు సకాలంలో చెల్లించి, అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

# క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

## - మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్న ఏసిపి ప్రశాంత్ రెడ్డి





కమలాపూర్ జనవరి 28 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలోని ఎం జె పి బాలుర పాఠశాలలో సీఎం కప్ లో భాగంగా ఎంపీడీవో గుండె బాబు ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ క్రీడా పోటీలలో కబడ్డీ లో మొదటి బహుమతి మర్రిపల్లిగూడెం,రెండవ బహుమతి కానీపర్తి గెలిపొందగా కో-కో లో మొదటి బహుమతి కమలాపూర్,రెండవ బహుమతి గూడూరు గెలుపొందారు అని ఎంపీడీవో గుండె బాబు తెలిపారు. క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మనలో ఉన్న ప్రతిభ మండల స్థాయిలోనే ఆగిపోకూడదు అని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా విద్యార్థులు పట్టుదలతో సాధన చేయాలని అన్నారు. విద్య తో పాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ ను గుర్తించి వెలికి తీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులలో ఏం దాగి ఉందో గుర్తించేది ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. రెండు రోజుల పాటు క్రీడలు విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఎంపీడీవో గుండె బాబు ను ఏసిపి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, ఎం జె పి బాలుర ప్రిన్సిపల్ డాక్టర్ రవీందర్, బాలికల ప్రిన్సిపల్ కవిత, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, చైతన్య, పిడి కృష్ణమూర్తి, పిఈటి లు రాజు, కిరణ్,నాగరాజు,స్వప్న,సంగీత,విష్ణు ప్రియ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్ టికెట్ల కుంపటి

- జెండా మోసి కష్టపడిన కార్యకర్తకు ఫలితం దక్కదు
- పర్షనాయక్ తండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
- నర్సంపేటలో వరంగల్ రోడ్ చౌరస్తా రోడ్డు పై నిరసన
- కోర్ర క్రాంతి కుమార్








నర్సంపేట జనవరి 28 ,సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ టికెట్ల పంచాయితీ కొనసాగుతున్నది. గత పది సంవత్సరాలుగా జెండా మోసి కష్టపడిన కార్యకర్తకు కౌన్సిలర్ గా టికెట్ దక్కలేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు క్రాంతి కుమార్ నర్సంపేట వరంగల్ మెయిన్ రోడ్డు పై నిరసన గళం వినిపిస్తున్నారు. నర్సంపేట అమరవీరుల స్థూపం ముందు కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేయడం జరిగింది. నిరసన చేస్తున్న క్రమంలో తమతో పాటు నిరసనలు కూర్చున్న సోదరులు స్పృహ తప్పి పడిపోయారు అలాగే తమతో వచ్చిన సమీప బంధువు క్రాంతి కుమార్ కు కౌన్సిలర్ టికెట్ ఇవ్వాలని గడ్డి మందు త్రాగడం జరిగింది. గమనించిన సమీప బంధువులు వచ్చి దవాఖానకు చేర్చారు. పోలీస్ అధికారులు వచ్చి ట్రాఫిక్ ను, సరిచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు అభ్యర్థులను మార్చుకోకపోతే రెబల్స్?గా పోటీ చేస్తాం. అధిష్టానం డబ్బులకు ఆశపడి కష్టపడ్డ కార్యకర్తలకు టికెట్లు ఇవ్వకపోతే టికెట్ చిన్న వారిని ఓడగొడుతామంటూ హెచ్చరిస్తున్నారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవనికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

## - సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాద్రాజు వెంకన్న



ఖానాపూరం జనవరి 28, సూర్య (మేజర్ న్యూస్) : శ్రీ స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆహ్వానించిన ఖానాపురం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాద్రాజు వెంకన్న ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలోని ప్రఖ్యాత ,ప్రాచీన ఆలయం శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణం 2 తేదీన సోమవారం రోజున నిర్వహించబడును ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ నిర్మాణ కర్త మాద్రాజు వెంకన్న మరియు ఖానాపురం మండలం సర్పంచుల ఫోరం బాధ్యులు , మజి ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునగాల వెంకట్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు వెంకటనారాయణ గౌడ్, ఖానాపురం మండలం సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, బానోత్ వీరన్న, బాధవత్ జ్యోతి బాలకిషన్, ఆబోతు శ్రీలత-అశోక్, లకావత్ వసంత- ప్రవీణ్, కూస విమల లింగమూర్తి, యూత్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ , పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ



నల్లబెల్లి ,జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య : రంగాపురం సెకండరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు, ఆరవ వార్డు మెంబర్ కుసుంబ రఘుపతి తనిఖీ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాల శుభ్రం గురించి వారికి వివరించారు. పాఠశాలలో ఎంతమంది హాజరవుతున్నారని వారికి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం విద్య మీద చాలా ఖర్చు చేస్తుందని ప్రతి పేద విద్యార్థికి విద్య అందాలనే సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

# గద్దెకు చేరుకున్న సారలమ్మ

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- నేడు సమ్మక్క రాక..



భీమదేవరపల్లి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క--సారలమ్మ మినీ మేడారం జాతర ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గిరిజన సాంప్రదాయం ప్రకారం కోయ పూజారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో సారలమ్మ గద్దెకు చేరుకుంది. సారలమ్మ రాకతో ఆలయ పరిసరాలు భక్తుల నినాదాలతో మార్మోగాయి. శివసత్తులు పూనకాలతో ఊగిపోతూ అమ్మవారికి ఘన స్వాగతం పలికారు. గద్దె వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారలమ్మ గద్దెకు చేరే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎల్కతుర్తి సీఐ రమేష్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, జాతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల సమరానికి బీజేపీ సిద్ధం

## - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జనవరి 28, సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ హనుమకొండ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు మరియు నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రబారి రావు పద్మ రెడ్డి 30 వార్డ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా ఈసారి యువత మరియు మహిళలు పెద్ద ఎత్తున ముందుకు రావడం చాలా సంతోషకరం. నర్సంపేట అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని నమ్మి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మరియు వచ్చే ఎన్నికల్లో కమలం పువ్వును గెలిపించి, నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ శ్రీ సీతారాం నాయక్ గారు, కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు గారు, వరంగల్ జిల్లా బాకం హరిశంకర్ గారు, మదిరెడ్డి దేవేందర్ రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్






అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి కూనమల్ల పృథ్వీరాజ్ జూలూరి మనిష్ గౌడ్ జగన్, శీలం సత్యనారాయణ పంజాల శ్రీరామ్ దుగ్యాల సమ్మయ్య మల్యాల సాంబమూర్తి నరేందర్ బీజేపీ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ముగింపు

## - విజేతలకు బహుమతుల ప్రధానం



నల్లబెల్లి ,జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండలం గోవింద పురం గ్రామపంచాయతీ పరిధిలో మిత్ర మండలి, స్నేహయువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు నల్లబెల్లి మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని డాక్టర్ సారంగపాణి పేర్కొన్నారు. కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను పునరుద్ధరించడానికి యువజన సంఘాలు క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. విజేత జట్లు: ప్రథమ బహుమతి: ముల్లకట్ట రాంపూర్ జట్టు (10,116) ద్వితీయ బహుమతి: ఎస్ఎస్ నర్సాపూర్ జట్టు (7,116) తృతీయ బహుమతి: కొడిశెల జట్టు (5,116) నాల్గవ బహుమతి: గోవిందపూర్ జట్టు (3,116) ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత మోతిలాల్, ఉప సర్పంచ్ శ్రీలత సమ్మయ్య, మాజీ సర్పంచ్ కడుదూరి కట్టయ్య, మాజీ ఎంపీటీసీ గుండాల రాజ కొమురయ్య, మోర్తాల మనోహర్, దుంపల ఇంద్రారెడ్డి, టేకుల మేడారం చైర్మన్ కొట్టెం రాజ్ కుమార్, పూజారి గట్టి నరసయ్య, మాజీ చైర్మన్ ఆగబోయిన సదానందం, గట్టి హరీష్, ఆగబోయిన రణధీర్, నవీన్ శ్రీకాంత్ మరియు యువజన సంఘాల సభ్యులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగామ మాతా శిశువు ఆస్పత్రి వద్ద అన్నదానం



జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి జనవరి 28 మేజర్ న్యూస్): బుధవారం పులి తనిష్య తనీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు పులి వైశాలి రజనీకాంత్ జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న తనిష్య తనీష్ కుమార్ కు వారి తల్లిదండ్రులకు అమ్మ పౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో కళ్యాణ్ తరుణ్ అరుణ్ మనీ ఆసన్ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, పల్లె హరీష్ ఎండి అఫ్రోజ్, ఎండి యాకూబ్, బొట్ల రమేష్ , ఎండి అజిత్ ఉలేగుల మణి కొయ్యడ విశ్వ,, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## - ఘనంగా ప్రారంభమైన కోదండరామ ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం భక్తుల కన్నుల పండుగగా నిలిచింది. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తి వాతావరణంతో మారుమోగింది. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనున్న పదవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, భజనలు, హరికథలు, సంగీత--నాట్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కావేరి సీడ్స్ అధినేత గుండవరపు వనజ భాస్కరరావు దంపతులు తెలిపారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి గట్ల నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్, భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి దంపతులు, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ సిక ప్రదీప్ దంపతులు, బొల్లోని పల్లి గ్రామ సర్పంచ్ బొల్లి మానస ప్రశాంత్ దంపతులు తదితర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామ పెద్దలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయగా, నిర్వాహకులు క్రమబద్ధమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకలతో గట్ల నర్సింగాపూర్ గ్రామం మొత్తం భక్తిశ్రద్ధలతో, ఉత్సవ వాతావరణంతో కళకళలాడుతోంది.

# బిఆర్ఎస్ పార్టీ 12మంది కౌన్సిలర్ల జాబితా విడుదల

## - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట 28 సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ, మొదటి జాబితా లో 12 మంది అభ్యర్థులను ప్రకటించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా వారి పేర్లు ఒక ప్రకటన లో తెలిపారు. 2 వ వార్డు గోలి అనిత- శ్రీనివాస్ రెడ్డి,7వ వార్డు గాండ్లోజు భాస్కర్ 9 వ వార్డు రాయిడి కీర్తి- దుష్యంత్ రెడ్డి 10 వ వార్డు నాగిశెట్టి పద్మ -ప్రసాద్ 12 వ వార్డు ఇస్లావత్ రజిత -రాజన్న 13 వ వార్డు ఆంగోతుసుధాకర్ లాల్ 14 వ వార్డు బూస శిరీష - రాజు 16 వ వార్డు బానోత్ నవీన్ నాయక్ 24 వ వార్డు పెండెం శివానంద్ 25వ వార్డు నాడెం సునీత- శాంతి కుమార్ 29 వ వార్డు నాగేల్లి పద్మ- వెంకటనారాయణ గౌడ్ 30 వ వార్డు బండి ప్రవీణ్ మిగతావి త్వరలో ప్రకటిస్తాం అని అన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం



భీమదేవరపల్లి, జనవరి 28(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో కావేరి భాస్కర్ రావు చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్?ను బుధవారం ఘనంగా పునఃప్రారంభించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన కావేరి సీడ్స్ ఎండీ భాస్కర్ రావు రూ.5,50,000 వ్యయంతో తన సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్?ను పునర్నిర్మాణం చేయించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు స్వయంగా వాటర్ ప్లాంట్?ను ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, రానున్న ఐదేళ్లలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన ప్రకటనపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, ఉప సర్పంచ్ బొడిగే శ్రీనివాస్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్?లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.